క్లుప్తంగా

ఘనంగా గోపూజోత్సవం



గోపూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న రామానంద స్వామిజీ

చీరాల అర్బన్: పట్టణంలోని నల్లగాంధీబొమ్మ సెంటర్‌లో శ్రీమహాలక్ష్మమ్మ అమ్మవారి మందిర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గోపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వాడరేవు రామానంద సరస్వతి స్వామిజీ విచ్చేసి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో 50 ఆవులకు కమిటీ తరుపున దాణా గిన్నెలను అందించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో మందిర కమిటీ అధ్యక్షులు మునిపల్లి శంకరరావు, సెక్రటరీ చింతా రమేష్, ట్రెజరర్ మద్దాల రాధాకృష్ణమూర్తి, యింతేటి వాసుబాబు, ఆశ్రమ మేనేజర్ నారాయణం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీకొన్న ఆటో

మేదరమెట్ల: ఆటో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో వ్యక్తికి గాయాలయ్యాయి. ఈఘటన మంగళవారం మండలంలోని బొడ్డువానిపాలెం సమీపంలో చోటుచేసుకుంది. అందిన వివరాల మేరకు.. అద్దంకికి చెందిన అద్దేపల్లి సురేష్ ఆటో నడుపుకొంటూ నాగులుప్పలప్పాడు బయలు దేరాడు. ఆటో బొడ్డవానిపాలెం సమీపానికి రాగానే డివైడర్‌ను ఢీకొంది. దీంతో సురేష్ రోడ్డుపై పడిపోగా ఆటో పొలంలోకి దూసుకుపోయింది. ఈప్రమాదంలో సురేష్‌కు స్వల్పగాయాలు కాగా 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మేదరమెట్ల పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



రోడ్డుపై పడిఉన్న అద్దేపల్లి సురేష్



కోలలపూడిలో కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు



మాట్లాడుతున్న పానెం చిన హనిమిరెడ్డి



రామాపురంలో ముగ్గుల పోటీల్లో మహిళలు

ఆనందాల కాంతి.. సంక్రాంతి

- ఘనంగా సంక్రాంతి, కనుమ పండుగలు
- బంధువుల రాకతో గ్రామాల్లో సందడి
- ముగ్గుల పోటీలు, సంప్రదాయ పోటీలతో హడావుడి



శింగరకొండలో హరిదాసులతో సహాయక కార్యదర్శి సుభద్ర, దేవస్థాన సిబ్బంది

అద్దంకి/అద్దంకి రూరల్/జే పంగులూరు/బల్లికురవ: తెలుగు వారి అతిపెద్ద పండుగ సంక్రాంతి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం సంక్రాంతి, మంగళవారం కనుమ పండుగలను ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకున్నారు. ప్రతి ఇంటిముందు మహిళలు రంగు రంగుల రంగవల్లులు దిద్దారు. ఇంట్లో పిండి వంటలు చేసి, పొంగలితో దేవుడికి నైవేద్యం పెట్టారు. సంప్రదాయ ఎడ్ల పందేలు, కోళ్ల పందేలు, వివిధ నాటకాలతో గ్రామాలు సందడిగా మారాయి. సంతమాగులూరు, మండలాల్లోని గ్రామాల్లో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలతో పాటు, వివిధ పోటీలను నిర్వహించి నిర్వాహకులు గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో దేవస్థాన సహాయక కార్యదర్శి టి. సుభద్ర ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. దేవస్థాన ఆవరణలో ఆమె పాలు పొంగించి పొంగళ్లు పెట్టారు. హరిదాసులు, గంగిరెద్దులతో ఆలయ ఆవరణతో సందడి నెలకొంది. సంబరాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

■ సంక్రాంతి పర్వదిన వేడుకల్లో భాగంగా బల్లికురవ మండలం కొనిదెన, అంబడిపూడి, గుంటుపల్లి గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. పూజల తదుపరి అర్చకులు ఐవీ శోభనాచార్యులు, పీ లక్ష్మీ వరప్రసాదరావు, పీ. సుధాకరరావు, ధర్మకర్తలు ఆధ్వర్యంలో ఆలయాల్లోని ఉత్సవ విగ్రహాలను గ్రామోత్సవం చేశారు. మల్లాయపాలెం సర్పంచ్ జూపల్లి రాఘవరావు వైఎస్సార్ విగ్రహం వద్ద ముగ్గుల పోటీలు ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు గ్రామ వైఎస్సార్ సీపీ నాయకుడు ముద్దపాటి శంకర్, జూపల్లి లింగయ్య పాల్గొన్నారు.

■ పంగులూరు గ్రామంలోని భీమలింగేశ్వరస్వామి వారి ఉత్సవ విగ్రహం, వేణుగోపాల స్వామి, సాయిబాబా, మద్విరాట్ పోతులూరి వీరబ్రంహేంద్ర స్వామి వారి ఉత్సవ మూర్తులను భక్తిశ్రద్ధలతో గ్రామం అంతా ఊరేగించారు. ఊరేగింపు సందర్భగా శివపార్వతులు, అభయాంజనేయ స్వామి వారి వేష ధారణ ఆకట్టుకుంది.

విజేతలకు బహుమతుల పంపిణీ..

కారంచేడు/చినగంజాం/మార్టూరు/యద్దనపూడి: సమాజంలో మహిళలు కేవలం కొన్ని రంగాలకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణిస్తూ శభాష్ అనిపించుకుంటున్నారని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. సోమవారం సాయంత్రం ఆమె మండల కేంద్రమైన కారంచేడు చినవంతెన సెంటర్ వద్ద సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల పంపిణీలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో సంతూర్ సోప్స్ సేల్స్ మేనేజర్ కోటేశ్వరరావు, పీ వెంకన్న, టీ ఆంజనేయులు, ప్రసాద్, నిర్వాహకులు, మహిళలు పాల్గొన్నారు. కారంచేడులో పెద బాజరు శివాలయం, మాధవస్వామిగుడి, వైష్ణవీదుర్గామాత ఆలయం, కట్టమల్లేశ్వరస్వామి ఆలయం, వెంకటేశ్వరస్వామిగుడి, సాయి మందిరం, సీతారామాలయంలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

■ మార్టూరు మండలం కోలలపూడి గ్రామంలో గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. కోలలపూడి హిందూ గౌడ యూత్ ప్రథమ స్థానం పొంది రూ.20 వేలు, మార్టూరుకు చెందిన శ్రీకృష్ణయూత్‌వారు ద్వితీయ బహుమతి పొంది రూ.15 వేలు, రామకూరి యూత్ తృతీయ స్థానం పొంది రూ.10 వేల నగదు పురస్కారం పొందారు. ఇటీవల ఎస్సైగా ఎన్నికైన సందర్భంగా రాంబాబును పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. సర్పంచ్ ఎమ్ సతీష్‌కుమార్ అధ్యక్షతన కొండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్ షిప్‌లను పంపిణీ చేశారు.

■ యద్దనపూడి మండలం పూనూరు, యద్దనపూడి, చింతపల్లిపాడు చిమటవారిపాలెం గ్రామాల్లో స్వామివారి ఉత్సవమూర్తులను స్థానిక చెరువుల్లో తెప్పోత్సవం నిర్వహించారు.

సంక్రాంతితో ప్రతి ఇంటా ఆనందం

అద్దంకి రూరల్: సంక్రాంతి పండగ ప్రతి ఇంటా ఆనందం తేవాలని అద్దంకి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి అద్దంకిలోని 18వ వార్డులో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

వీధివీధినా సంక్రాంతి సంబరాలు..

చీరాల అర్బన్/వేటపాలెం: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని వీర రాఘవస్వామి వారి నగరోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఉత్సవ దాత చింతనబోయిన శ్రీనివాసరావు దంపతులచే నిర్వహించారు. స్వామివారిని పురవీధుల్లో భక్తుల దర్శనార్థం ఉత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలను అర్చకులు దిట్టకవి వాసుదేవాచార్యులు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

■ వేటపాలెం మండల పరిధిలోని మత్స్యకార గ్రామం రామాపురంలో ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు నిర్వహించారు. రవికాంత్‌రెడ్డి విజేతలకు బహుమతులకు సహకారం అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సమన్వయకర్త శవనం చంద్రారెడ్డి, పెద్ద కాపులు ఆవుల శ్రీను, లక్ష్మయ్య, జాలయ్య పాల్గొన్నారు.



పూనూరులో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం



మల్లాయపాలెంలో బహుమతులు అందిస్తున్న నాయకులు



కారంచేడు గ్రామోత్సవంలో స్వామివారు



పంగులూరులో దేవతామూర్తుల విగ్రహాలను ఊరేగిస్తున్న గ్రామస్తులు



వేటపాలెం చెన్నకేశవస్వామి దేవస్థానంలో బొమ్మల కొలువు



మల్లాయపాలెంలో వేసిన జైజవాన్-జైకిసాన్ ముగ్గు



కారంచేడులో ముగ్గుల పోటీల్లో విజేతకు బహుమతి అందిస్తున్న పురందేశ్వరి



చీరాలలో వీరరాఘవస్వామి వారి నగరోత్సవం



కొనిదెనలో గ్రామోత్సవం

కరణం వెంకటేష్‌ను కలిసిన మంత్రి మేరుగు



కరణం వెంకటేష్‌ను కలిసిన మంత్రి నాగార్జున



కరణం బలరాం, వెంకటేష్‌ను కలిసిన ఆర్డీవో, డీఎస్పీలు

చీరాల: వైఎస్సార్‌సీపీ చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌కు సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా చీరాల నియోజకవర్గంలోని పలువురు పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఒంగోలులోని ఆయన నివాసానికి వెళ్లి పార్టీ నాయకులు పుష్పగుచ్ఛాలను అందించారు. కరణం వెంకటేష్‌ను ప్రకాశం జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున, ఆయన తనయుడు జిల్లా యువత అధ్యక్షుడు మేరుగ నాగ్‌చంద్‌లు కలిశారు. అలానే చీరాల ఆర్డీఓ పి.సరోజిని, డీఎస్పీ పి.ప్రసాదరావు, సీఐలు మర్యాద పూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అలానే చీరాల పట్టణంలోని పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రైల్వేస్టేషన్‌లో ముమ్మరంగా తనిఖీలు

చీరాల రూరల్: సాధారణ ఎన్నికల దృష్ట్యా గుంతకల్లు రైల్వే ఎస్పీ చౌడేశ్వరి ఆదేశాల మేరకు సోమవారం రాత్రి చీరాల రైల్వే స్టేషన్‌లో జీఆర్పీ పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఎన్. శ్రీకాంత్‌బాబు, ఎస్సై సీహెచ్. కొండయ్య మాట్లాడారు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు రైళ్లలో, రైల్వే స్టేషన్లలో అక్రమ మద్యం, గంజాయి మొదలగు అక్రమ రవాణాను అరికట్టేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే వారికి సంబంధించిన బ్యాగులను, పార్శిళ్లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు చెప్పారు. నిషేధిత వస్తువులను పార్శిళ్లలో బుక్‌చేసిన వారిపై కఠిన తీసుకుంటామని హెచ్చరించారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై నిఘా ఉంచుతున్నట్లు వారు చెప్పారు. తనిఖీలు ఎన్నికల వరకు నిరంతరాయంగా కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ తనిఖీల సందర్భంగా ఇద్దరు నేరస్తులను అదుపులోకి తీసుకున్నామని వారు పేర్కొన్నారు.

సిబ్బందికి నూతన వస్త్రాలు పంపిణీ



దుస్తులు పంపిణీ చేసిన కాంట్రాక్టర్‌తో సిబ్బంది

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని రాచపూడి, మేదరమెట్ల సీపీడబ్ల్యూఎస్ స్కీమ్‌కు చెందిన సిబ్బందికి కాంట్రాక్టర్ ఈమని శ్రీనివాసరెడ్డి నూతన వస్త్రాలు సోమవారం అందజేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతిఏటా ఇస్తున్నట్లుగానే పనిచేసే సిబ్బంది మొత్తానికి నూతన వస్త్రాలను అందజేశామని తెలిపారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ

వేటపాలెం: నియోజకవర్గ పరిధ/ లోని వివిధ కాలనీకు చెందిన 221 పేద కుటుంబాలకు మార్పు సేవా సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు మంగళవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా సంస్థ ప్రతినిధి మార్పు గ్రేగోరి మాట్లాడుతూ మిచాంగ్ తుఫాన్ బాధితులకు చేయూతనందించేందుకు సంస్థ ముందుకు వచ్చిందని తెలిపారు. సెయింట్ ఆన్స్ స్కూల్ వద్దగల రోశయ్య కాలనీకి చెందిన 90 కుటుంబాలకు, వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం పంచాయతీ తానాకాలనీలో 53 కుటుంబాలకు, అక్కాయిపాలెం పంచాయతీ ఎస్టీ కాలనీలో 78 కుటుంబాలకు సరుకులు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రతిపాటి శ్రీమన్నారాయణ, ఫాదర్ జ్యోతిరాజ్, ఏసురత్నం, కరుణాకర్, కౌన్సిలర్ సత్యానందయం మార్పు విన్సెంట్‌పాల్ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి పాటుపడదాం



పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో విద్యార్థులు

బల్లికురవ: సంక్రాంతి సందర్భంగా 15 సంవత్సరాల క్రితం చదువుకున్న పాఠశాలలో 42 మంది పూర్వ విద్యార్థులు ఒక్కటయ్యారు. ఒకరికొకరు కుశల ప్రశ్నలతో ఆనాటి రోజులకు గుర్తు చేసుకున్నారు. సోమవారం మండలంలోని పెదఅంబడిపూడి ఉన్నత పాఠశాలలో 1998-99లో పదోతరగతి చదివిన విద్యార్థులు పాఠశాలలో సందడిచేశారు. ఆనాటి రోజులను చిలిపి చేష్టలను గుర్తు చేసుకున్నారు. గురువులు జీ. నారాయణరావు, సాంబయ్య, పీ. సాంబశివారెడ్డి, సుబ్బారెడ్డి, షరీఫ్‌లను సత్కరించారు. ప్రభుత్వం నాడు-నేడుతో పాఠశాలల రూపురేఖలను మార్చటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పూర్వవిద్యార్థుల సమ్మేళనానికి విద్యార్థులు పీవీ రాయుడు, పిచ్చయ్య, చంద్రయ్య, ఎన్ వెంకటేశ్వర్లు, విజయ్, అనిత, రాధిక, లక్ష్మీ, ఆధ్వర్యం వహించారు.

26 మద్యం సీసాలు స్వాధీనం

కారంచేడు: మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచి విక్రయిస్తున్న అక్రమ మద్యం సీసాలను కారంచేడు ఎస్ఐ శ్రీనివాసరావు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ వివరాల ప్రకారం మంగళవారం రాత్రి కారంచేడు కట్ట మీద అక్రమంగా మద్యం సీసాలను నిల్వ చేసి విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో సిబ్బందితో దాడి చేశామన్నారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మహిళ వద్ద 26 క్వార్టర్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని ఆమెపై కేసు నమోదు చేసామన్నారు. అసాంఘిక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ఎవరైనా అలాంటి విషయాలను గమనిస్తే వెంటనే 91211 02145 ఫోన్ నంబర్‌కు సమాచారం ఎస్ఐ కోరారు.

జిల్లాస్థాయి కబడ్డీ విజేత పంగులూరు

జే.పంగులూరు: సంక్రాంతి సందర్భంగా మండల పరిధిలోని పంగులూరు గ్రామంలో నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ విజేతగా పంగులూరు జట్టు నిలిచింది. ఈ పోటీలకు మొదటి స్థానం సాధించిన పంగులూరు జట్టుకు రూ. 15,116 అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి ఇవ్వగా, మండల కన్వీనర్ స్వయంపు హనుమంతురావు బహుమతి అందించారు. రెండో బహుమతి అంబేడ్కర్ జట్టు పంగులూరుకు రూ. 10116 రాయిణి రాంబాబు జ్ఞాపకార్థం తమ్ముడు రాయిణి సుబుద్ధి, మూడో బహుమతి ధర్మవరం జట్టుకు రూ.5,116 కొణతం బ్రదర్స్, నాలుగో బహుమతి మార్టూరు జట్టుకు రూ. 3116లు గణేష్ యూత్ ఫోర్స్ అందించారు.



విజేతకు బహుమతి అందిస్తున్న హనుమంతురావు

రాతి ముఖ మండప నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న దాతలు

అద్దంకి రూరల్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన రాతి ముఖమండప నిర్మాణానికి అద్దంకికి చెందిన మేకా అజయ్‌ఘోష్ కుమార్, ధర్మపత్ని రమాదేవి రూ. 1,01,116 లను సోమవారం దేవస్థాన సహాయక కార్యాదర్శి టి. సుభద్రకు అందజేశారు.

రాజుపాలెంలో తెప్పోత్సవం



రాజుపాలెం గ్రామంలో తెప్పోత్సవ దృశ్యం

మార్టూరు: సంక్రాంతి పండుగ సందర్భంగా కనుమ రోజు మంగళవారం సాయంత్రం మండలంలోని రాజుపాలెం గ్రామంలో తెప్పోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని కోదండ రామాలయంలోని సీతా రాముల వారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పూజల అనంతరం గ్రామంలో ఊరేగింపు నిర్వహించి స్థానిక చెరువులో తెప్పోత్సవం నిర్వహించారు.

ఘనంగా మాయావతి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న బీఎస్పీ నాయకులు

అద్దంకి రూరల్: బహుజన సమాజ్‌వాది పార్టీ అధ్యక్షురాలు మాయావతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆపార్టీ నాయకులు సోమవారం స్థానిక దర్శిరోడ్ పక్కన గుడారాలు వేసుకుని నివాసం ఉంటున్న పేదల మధ్య మాయావతి జన్మదిన వేడుకలు జరిపారు. వారి మధ్య కేక్ కట్ చేసి అందరికి పండ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు మందా జోసఫ్, దళిత బహుజన్ రిసోర్స్ సెంటర్‌ఏరియా కోఆర్డినేటర్ పులిపాటి వీరయ్య, పలిపాటి ఎబేలు, జ్యోతి రమేష్‌బాబు, జ్యోతి మూర్తి పాల్గొన్నారు.

హరిదాసుకు పాదపూజ



హరిదాసుకు పాదపూజ చేస్తున్న మహిళలు

బల్లికురవ: శివకేశవులకు ప్రీతిపాత్రమైన మార్గశిర మాసం ముగింపు, సంక్రాంతి పర్వదినం సందర్భంగా కొప్పరపాడులో హరిదాసు పి. సత్యనారాయణకు పాదపూజ చేశారు. నెలరోజులుగా హరిలోరంగహరి అంటూ సంకీర్తనలతో తెల్లవారుజామున 5 గంటల నుంచి వెలమవారిపాలెం, ఎస్ఎల్ గుడిపాడు, వైదన, కొప్పరపాడు గ్రామాల్లో సంక్రాంతి సందడి చేసిన సత్యనారాయణను సత్కరించారు. 5 దశాబ్దాలుగా ఇంటింటా తిరుగుతున్న హరిదాసుకు తమకు తోచిన విధంగా నగదుతో దండలు వేసి, పాదపూజ చేసి సత్కరించారు. తాను పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని హరిదాసు సంతోషం వ్యక్తం చేశారు.